# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 103 ప్రకాశం, మంగళవారం 13- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-







## మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ గా పులి శ్రీనివాసులు



**క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా....**రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కు నూతన జాయింట్ కలెక్టర్ గా పులి శ్రీనివాసులు ఐ.ఎ.ఎస్ నియమితులయ్యారు.ఈయన ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన గతంలో ప్రకాశం జిల్లా ఇ=గా గా కూడా విధులు నిర్వహించారు.....














**క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా .....**

సంక్రాంతి పండుగ అనేది తెలుగు ప్రజలకు భారతదేశంలో అందరికీ ఎంతో గొప్ప పండుగని ఈ పండుగ జరుపుకోవడం కొరకు తెలుగు ప్రజలుఎంతో ఆనందంతో ఎదురు చూస్తుంటారని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో భోగభాగ్యాలతో సంతోషంగా గడపాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకోవాలని మేదరమెట్ల,కొరిసపాడు ఎస్ఐలు ఎస్కే రఫీ సురేష్ పేర్కొన్నారు, సోమవారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ పియు ఆధ్వర్యంలో మేదరమెట్ల టిఐ కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరిగినది మేదరమెట్ల ఎస్సై ఎస్కే రఫీ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే మత సామ్రస్యానికి ప్రతీక అని కుల మతాలకు అతీతంగా అందరూ చాలా ఆనందంగా గడుపుకునే పండగని పేర్కొన్నారు కొరిశపాడు ఎస్సై సురేష్ మాట్లాడుతూ నిరుపేదల పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండాలి అని నిరుపేదల కుటుంబాల్లో కూడా పండగ వాతావరణం కనిపించాలంటే వారికి మన వంతు సహాయ సహకారం చేస్తూ వారిని కూడా ఆదరించి మన వంతు సహాయ సహకారాలు అందించి వారు కూడా ఈ సంక్రాంతి కనుమ భోగి పండుగ ఆనందంతో గడుపుకునే విధంగా మన వంతు సహాయం అందించాలని వారికి, అని పేర్కొన్నారు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డి దుర్గా సురేంద్ర మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల కొరకు, హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన కొరకు క్షేత్రస్థాయిలో మనం చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు సంక్రాంతి సంబరాలు సందర్భంగా హెల్ప్ పి. యూ ఆధ్వర్యంలో సిబ్బందికి రంగోలి పోటీలు మ్యూజిక్ చైర్ వివిధ ఆటల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎన్ ఎం ఎం మౌనిక కొరిశపాడు నాగులప్పలపాడు, అద్దంకి మార్టూరు ఓఆర్డబ్ల్యూలు ఆర్ కృష్ణవేణి, ఎం మల్లేశ్వరి, బి. హారిక, వి మల్లేశ్వరి టీ శ్రావణి పాల్గొన్నారు.....

## విపిఆర్ నేత్ర ద్వారా ప్రతి గ్రామంలో కంటి వెలుగులు

**- సేవ కోసమే విపిఆర్ ఫౌండేషన్**

**- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి,**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ప్రతి ఇంటిలో సంతోషం కనిపిస్తోందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. 2029లో కూటమి ప్రభుత్వమే వస్తుందని స్పష్టం చేశారు. ఉలవపాడు మండలం లోని మన్నేటికోట, లింగసముద్రం మండలం అంగిరేకులపాడు, మేదరమెట్లపాలెం పంచాయతీలోని జంగాలపల్లిలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 3 విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్లను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. అంగిరేకులపాడులో సిమెంట్ రోడ్లు, గోకులం షెడ్లను ప్రారంభించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద చిత్ర పటానికి పూల మాలను వేసి నివాళులను అర్పించారు.

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కళ్లలో నేడు సంతోషం కనిపిస్తోందంటే అది సీఎం చంద్రబాబు పాలన వల్లే సాధ్యమన్నారు. ప్రతి గ్రామంలో అభివృధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. 1వ తేదీనే పింఛన్లు అందిస్తున్నారని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి లో ముందుకు తీసుకుపోతున్నారని చెప్పారు. ప్రజలకు అవసరం అయిన పనులు మాత్రమే చేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేస్తున్నారన్నారు. కందుకూరు మళ్ళీ ప్రకాశం జిల్లాలో కలవడంలో ఆయన కృషి చాలా ఉందన్నారు. నియోజకవర్గంలో వివిధ బ్రిడ్జి ల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని చెప్పారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2017లో ఏర్పాటు చేసిన ప్లాంట్స్ ఇప్పటికీ పని చేస్తున్నాయని వివరించారు. విపిఆర్ నేత్ర ద్వారా మూడు మండలాల్లో 15 వేల మందికి ఉచితంగా కంటి పరీక్షలు, 8వేల మందికి అద్దాలు అందజేసినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 145 మంది దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందించినట్లు తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధితో కందుకూరు నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ఎలాంటి ఢోకా ఉండదన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గతంలో ఎంపీలు గ్రామాలకు ఒక్కరోజు కూడా వచ్చేవారు కాదని, కానీ నేడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిత్యం ప్రజల మధ్యే తిరుగుతుంటారని చెప్పారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు 3 విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించామని, వందల కోట్ల అభివృద్ధి పనులు కేటాయిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ లకు ధన్యవాదాలను తెలిపారు. నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా దాదాపు 10 కోట్ల రూపాయలు ప్రజలకు అందించామన్నారు. బిపిసిఎల్ కంపెనీ, ఇండోసోల్ సోలార్, రామాయపట్నం పోర్టు ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి పులివర్తి బసవయ్య నాయుడు, మాధవి, శ్రీనివాస్ బాబు, మండల పార్టీ టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పూరిమెట్ల గురునాథం, దామా మల్లేశ్వరరావు, జనిగర్ల నాగరాజు, చిమ్మిరి వంశీ, అల్లం సుబ్బారావు, కూరపాటి విజయ భాస్కర్, కూరపాటి శ్రీనివాసులు, ముప్పరాజు వెంకటేశ్వర్లు, బెల్లం కృష్ణమోహన్, వంకాయలపాటి మాల్యాద్రి, మనోహర్, రంగయ్య, వీరస్వామి, సాంబయ్య, రఫీ, మండలంలోని ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో యువజనోత్సవ సందడి

### స్వామి వివేకానంద ఆశయాలతో విద్యార్థులకు స్ఫూర్తి





**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం యువజన దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. కళాశాలలోని లిటరేచర్ హబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలు యువతలో దేశభక్తి, నాయకత్వం, సృజనాత్మకత, జాతీయ స్పృహలను పెంపొందించేలా సాగాయి.యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో వ్యాస రచన పోటీ మరియు దేశభక్తి గీతాల పోటీలను నిర్వహించగా, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆలోచనలతో, గాత్ర ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఈ వేడుకలకు హరిని హాస్పిటల్స్, కందుకూరు కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మల్లికార్జున రావు ముఖ్య అతిథిగా హాజరై, పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. స్వామి వివేకానందుల ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని, లక్ష్యసాధనతో ముందుకు సాగితే యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించగలదని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన లిటరేచర్ హబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. ఎం. లక్ష్మణ రావు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కే. సుబ్బారెడ్డి, విద్యార్థి కోఆర్డినేటర్లు కె.ఎల్. నరసింహ, బి. వైష్ణవిలను ముఖ్య అతిథి అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, యువజన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. యువతే దేశానికి బలమని, స్వామి వివేకానందులు చూపిన మార్గాన్ని అనుసరిస్తే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని అన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, దేశభక్తి, నాయకత్వ గుణాలు, సామాజిక బాధ్యత పెంపొందించాలనే సంకల్పంతో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల నిరంతరం సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. చదువు తో పాటు వ్యక్తిత్వ వికాసం అవసరమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దుతాయని ఆయన స్పష్టం చేశారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి యువజనోత్సవ కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యువజన దినోత్సవ వేడుకలను ఘనంగా విజయవంతం చేశారు.

## సి సి ప్రశాంత్ కుటుంబానికి చేయూత



**ఉలవపాడు క్రైశీ కౌంటర్ ప్రతినిధి**, పోన్నలూరు వె లుగు కార్యాలయంలో సీసీగా విధులు నిర్వహిస్తున్న ప్రశాంత్ పార్థివ దేహాన్ని వెలుగు పీడీ నారాయణరావు సోమవారం సందర్శించి నివాళులను అర్పించారు.ఉద్యోగులు అంతిమ సంస్కారాలలో ఉద్యోగులు పాల్గొన్నారు. మట్టి ఖర్చుల నిమిత్తం రు.25000/- లను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నుండి తనకు ప్రభుత్వ పరంగా రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.సెర్ప్ ఉద్యోగులు, వివో ఏలు ఆర్థిక సహాయం సుమారుగా రు.,26,5000/కుటుంబ సభ్యలకు పిడి ,యూనియన్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం,సీసీ, అకౌంటెంట్లు సురేషు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ‘మన శంకర్ వరప్రసాద్గ సినిమా హంగామా అభిమానులతో కలిసి సినిమా వీక్షించిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీకౌంటర్ ప్రతినిధి,మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో, ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన “మన శంకర్ వరప్రసాదు సినిమా కావలిలో ఘన విజయంతో ప్రదర్శితమవుతూ అభిమానుల్లో విపరీతమైన ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా పట్టణంలో సినిమా హంగామా అంబరాన్ని అంటింది.సినిమా వీక్షణకు కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి హాజరు కావడంతో వెంకటేశ్వర సినిమా హాల్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఆయన థియేటర్‌కు చేరుకునే ముందు పెద్ద ఎత్తున అభిమానులు మేళతాళాలు, డప్పుల నడుమ ఘన స్వాగతంను పలికారు. చిరంజీవి, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో హెూరెత్తించారు.ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ,చిరు, పవన్ అభిమానులు పూలమాలలను వేసి ఆత్మీయ స్వాగతం పలికారు. మేళతాళాల మధ్య అభిమానుల మధ్యకు చేరిన ఆయన అభిమానులతో కలిసి సినిమా తిలకించారు. థియేటర్‌లో “బ్లాక్ బ్లస్టర్ బ్లాక్ బ్లస్టరు అంటూ అభిమానుల కేరింతలు, జై చిరంజీవి నినాదాలతో వాతావరణం మారుమోగింది.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యేఅభిమానులకు స్వయంగా తినిపించి శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం మెగాస్టార్ చిరంజీవి ,దర్శకుడు అనిల్ రావిపూడి లకు ఈ సినిమా ఘన విజయం సాధించిన సందర్భంగా ప్రత్యేక అభినందనలనుతెలియజేశారు. తెలుగు సినిమా పరిశ్రమ మరింత అభివృద్ధి చెందాలని, మంచి సినిమాలు ప్రేక్షకులను అలరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిరు, పవన్ అభిమానులు,పార్టీ నాయకులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సినిమా విజయోత్సవాన్ని సంబరంగా జరుపుకున్నారు.కావలిలో “మన శంకర్ వరప్రసాదు సినిమా సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకా ని కలిసిన వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



నెల్లూరు కంచర మల్లికార్జున రావు క్రైశీకౌంటర్ ప్రతినిధి,మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాకాని గోవర్ధన్ రెడ్డిను సోమవారంవారి నివాసంలో మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జిబుర్రా మధుసూదన్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు, నెల్లూరు జిల్లా మాజీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# పొగాకులో అన్య పదార్థాల నిర్మూలన పై శిక్షణ కార్యక్రమం

వలేటి వారిపాలెం జనవరి 12 పొగాకు బోర్డు కందుకూరు రెండవ వేలం కేంద్రం పరిధిలోని మండలంలోని అమ్మపాలెం గ్రామంలో ఆకు రెలుపు, క్యూరింగ్, గ్రేడింగ్ పొగాకులో అన్య పదార్థాల నిర్మూలన వంటి అంశాలపై రైతులకు , సిబ్బంది కి శిక్షణా కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి చంద్ర శేఖర్ మాట్లాడుతూ అడుగు ఆకులు వొదిలేసి పక్వానికి వచ్చిన వాటిని మాత్రమే రెలచాలి అని అన్నారు. ఆకు అల్లిక సమయం లో టార్పాలిన్ పట్టాలు విడిగా వాడాలి అన్నారు. గ్రేడింగ్ సమయం లో బుట్టలను అందు బాటులో ఉంచుకొని అన్యపదర్థాలను అందులో వేయాలని చెప్పారు. బారన్ లో కురోమీటర్ ఆ ఉపయోగించాలని దీనివలన అగ్ని ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు ఇంకా బ్యారెన్ లో క్యురింగ్ సమయం లో తీసుకోవలసిన మెలుకువలు, జాగ్రత్తలను గురించి తెలియజేశారు. అనంతరం పొగాకు తోటలు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఐటీసీ మేనేజర్ విజయ్ కుమార్ , జీపిఓ మేనేజర్ సుబ్బా నాయుడు పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




# డాక్టర్ ఉగ్రనరసింహ రెడ్డికి శుభాకాంక్షలు !మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం



క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన శుభసందర్భంగా కందుకూరు మాజీ ఎమ్మెల్యే , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం సోమవారం కనిగిరి లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలనుతెలియజేశారు. డాక్టర్స్ ఇద్దరు ప్రకాశం జిల్లా రాజకీయాలనుగురించి సుధీర్ఘంగా చర్చించుకున్నారు. ఆయన వెంట నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాకర్ల మల్లిఖార్జున రావు , తోకల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# కందుకూరులో రైతు సేవా సంఘం ఏర్పాటు

## 25 మందితో నూతన కమిటీ ఎంపిక




క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,కందుకూరురజక జన సంక్షేమ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని కందుకూరు పట్టణ రజక సేవా సంఘం గౌరవాధ్యక్షులు రిటైర్డ్ ఎంపీడీవో కే మాలకొండయ్య అన్నారు. కమిటీ సభ్యులంతా సేవా దృక్పథంతో పనిచేయాలని ఆయన సూచించారు. రజకులు అనైక్యత వలన ఇప్పటివరకు అభివృద్ధికి నోచుకోలేక పోతున్నామని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిని ఆదిగామించాలని సూచించారు.కందుకూరు పట్టణంలోని పడమట రజక పాలెం శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం రాత్రి పట్టణంలోని నలుమూలల నుంచి రజకుల సమావేశం అయ్యారు. రిటైర్డ్ పొగాకు బోర్డ్ అధికారి భీమవరపు బుచ్చయ్య అధ్యక్షత వహించారు. మరో అతిథి గౌరవ సలహాదారు ఉపాధ్యాయ సంఘంనేత కల్లగుంట మోహన్ రావు మాట్లాడుతూ రజక సంఘం నేతలు ఐలమ్మ మడేలయ్య, సంత గాడ్గే బాబా తదితరుల సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.రజక అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయాలన్నారు.రజకులుకు అండగా నిలవాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి సమిష్టిగా నిస్వార్ధంగా ముందుకు పోవాలని కోరారు. పలువురు యువకులు మాట్లాడుతూ రజక సేవా సంఘం ఎంపిక వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. రజక సంఘం బలోపేతంకు చేపట్టాల్సిన సలహాలు సూచనలు చేశారు.

25 మందితో నూతన కమిటీ:

సమావేశానంతరం 25 మందితో నూతనంగా కందుకూరు పట్టణ రజక సేవా సంఘం ఎంపిక చేశారు. పట్టణంలోని నలుమూలల నుంచి హాజరైన ప్రజల సమక్షంలో కమిటీని పారదర్శకంగా ఎంపిక చేశారు.అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా చిట్యాల శ్రీనివాసరావు, కామేపల్లి రమణయ్యలను ఎంపిక చేశారు.గౌరవ సలహాదారులుగా కండ్లగుంట మోహన్ రావు, కొచ్చర్ల పెదకొండయ్య, రిటైర్డ్ టీచర్ కొచ్చర్ల వెంకటేశ్వర్లు,మరో కొచ్చర్ల వెంకటేశ్వర్లు ఎంపిక చేశారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షులుగా రిటైర్డ్ ఎంపిడిఓ కోవూరు మాలకొండయ్య, మాజీ కౌన్సిలర్ తలమంచి బ్రహ్మయ్య,పాకల మాల్యాద్రి,ఉపాధ్యక్షులుగా కొచ్చర్ల ప్రసాదు, కొచ్చర్ల మల్లికార్జున్, వేపనగాళ్ళ ఆంజనేయులు మంచికలపాటి వెంకటేశ్వర్లు,కొచ్చర్ల మాల్యాద్రి (సుబ్బయ్య) సహాయ కార్యదర్శిగా కొచ్చర్ల మాల్యాద్రి (కరెంటు) కొత్తకోట మాల్యాద్రి, నోటి గారి రమణయ్య, బొప్పరాజు కాశీరత్నం, ప్రచార కార్యదర్శులుగా కొచ్చర్ల మాలకొండయ్య (పిఆర్) కొచ్చర్ల శ్రీనివాసులు (చిన్న వెంకయ్య) కోశాధికారిగా కొచ్చర్ల వెంకట్రావు, న్యాయ సలహాదారుగా అడ్వకేట్ కండ్లగుంట సూర్య ఆంజనేయులు, ఆడిట్ కమిటీ సభ్యులు గా కండ్లకుంట శ్రీనివాసులును ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎన్నికల అధికారిగా.కె.మోహన్ రావు వ్యవహరించారు. నూతన సభ్యులచే రిటైర్డ్ అధికారులు కే మాలకొండయ్య బుచ్చయ్య రిటైర్డ్ టీచర్ టీచర్ కొచ్చర్ల వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేయించారు.


# రేపు శ్రీగిరిలో ధనుర్మాస విశేష మహోత్సవాలు



ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి, నగరములోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరి పీఠపాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస విశేష మహోత్సవాలను బుధవారం నుంచి శుక్రవారం వరకు జరుగుతాయని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు వెల్లడించారు. 14వ తేదీ బుధవారం ఉదయం శ్రీవారికి తోమాల సేవ, సహస్రనామార్చన నిర్వహిస్తారు. సాయంత్రం 6౹౹30 లకు శ్రీవారికి శేష వాహన సేవ, పొన్నూరు వెంకట శ్రీనివాసులుచే తిరుప్పావై సంపూర్ణ ప్రవచనం జరుగుతాయి . 15వ తేదీ గురువారం సాయంత్రం శ్రీవారికి ఊంజల సేవ, శ్రీగిరి ఆస్థాన సంగీత విద్వాంసులు వివిఎస్ వినోద్ కుమార్ చే గాత్రకచేరి జరుగుతాయి. 16వ తేదీ శుక్రవారం ఉదయం శ్రీవారికి శుక్రవార అభిషేకం, సాయంత్రం 6 గంటలకు శ్రీవారి తిరువీధి ఉత్సవం, . స్వర్ణ సుబ్బారావు బృందంచే కోలాట ప్రదర్శన జరుగుతాయని భక్తులు ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి నిర్వాహకులు కోరారు.

# రహదారుల నిర్మాణంపై హర్షం వ్యక్తపరిచిన చంద్రబాబు

క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 12బెంగళూరు–విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో నాలుగు గిన్నిస్ ప్రపంచ రికార్డులు సాధించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించిన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో కలిసి ఈ విజయోత్సవ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. “కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పనిచేసే వేగం, సామర్థ్యం దేశంలో అందరికీ తెలుసు. ఆయన నాయకత్వంలో ప్రపంచస్థాయి రికార్డు సాధించడం గర్వకారణం,” అని కొనియాడారు. వేగంగా, అత్యంత పొడవైన 6 లేన్ల బిటుమిన్ రహదారిని నిర్మించి గిన్నీస్ రికార్డు సాధించిన రాజ్ పథ్ ఇన్ ఫ్రా కామ్ సంస్థను ప్రత్యేకంగా అభినందించారు.జనవరి 6 నుంచి 11వ తేదీ వరకు కేవలం ఐదు రోజుల్లో ఏకబిగిన 52 కిలోమీటర్ల మేర 6 లేన్ల రహదారిని నిర్మించారని, అదేవిధంగా నిరంతరాయంగా 10,655 మెట్రిక్ టన్నుల బిటుమిన్ కాంక్రీట్‌ను వేసి మరో ప్రపంచ రికార్డు నెలకొల్పారని వివరించారు. దీంతో పాటు 84.4 కిలోమీటర్ల నాలుగు లేన్ల రహదారి నిర్మాణ రికార్డును కూడా తిరగరాసినట్లు పేర్కొన్నారు. అమరావతి నుంచి బెంగళూరుకు నేరుగా నిర్మించ తలపెట్టిన రహదారికి ‘అమరావతి–బెంగళూరు రోడ్డు’గా పేరు పెట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.



# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని నలదలపూరు గ్రామంలోని పొగాకు బార్నిల వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. అతని వయసు సుమారు 45, 50 సంవత్సరాలు దాకా ఉండవచ్చు. అతని ఒంటిమీద వెలిసిపోయిన పచ్చ రంగు చొక్కా, గల్లలుంగి వేసుకుని ఉన్నాడు, మెడలో ఎరుపు రంగు దారం ఉంది. మృతి చెందిన వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే వలేటివారిపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ మరిది నాయుడు ను సంప్రదించవలసినదిగా సూచించారు.

## 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** ఎన్ హెచ్ 167బి శామీర్ పాలెం టోల్ ప్లాజా వద్ద రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీవోటీవీ నాగలక్ష్మి మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిత్యం ఈ రహదారి ఏర్పడినప్పటినుంది ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులను చైతన్య పరచాలని ఉద్దేశ్యంతో టోల్ గేట్ వద్ద రహదారిపై వేళ్ళు వాహనదారులను ఆపి రహదారి భద్రతపై అవగాహన కల్పించి అందరూ మానవహారంగా ఏర్పడి వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ వేగంకన్న ప్రాణం మిన్న అని ప్రాణంకు మించి మనకి ఇంకేమైనా విలువైనది ఏమీలేదని, రాత్రి పూట వాహనదారులు రేడియం స్టిక్కర్ అంటించుకుంటే వెనుకనుండి వచ్చే వాహనముల నుండి ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ కే మరిడి నాయుడు మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వాహనదారులను ఆపి కేసులు రాసి ఇబ్బంది పెట్టడం మా ఉద్దేశం కాదని మీ భద్రత కొరకే వాహనములను నిలిపి తనిఖీ చేశారు.

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనుల పరిశీలన-ఎమ్మెల్యే కావ్య



**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైంకౌంటర్ ప్రతినిధి,**బోగోలు మండలంలోని ప్రసిద్ధి ఆధ్యాత్మిక క్షేత్రం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సోమవారం ఆలయ అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న అభివృద్ధి భాగంగా కోనేరు అభివృద్ధి,నూతన కళ్యాణ మండపాలు,తూర్పు రాజగోపురం, తూర్పు రాజగోపురం మెట్లు నిర్మాణం,స్వామి వారి రథం భద్రపరచు గది, ప్రహరీ గోడ నిర్మాణం,మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు, భక్తులకు అవసరమైన వసతులు, ఆలయ సుందరీకరణ, రహదారి, త్రాగునీటి సౌకర్యాలు తదితర అంశాలపై ఆయన అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. భక్తులు ఎటువంటి అసౌకర్యం లేకుండా స్వామి దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల పురోగతిపై ఆలయ అధికారులతో చర్చించిన ఆయన, ఆలయ చారిత్రక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా అవసరమైన అన్ని సహాయాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.. ఈ సందర్భంగా గ్రామస్తులతోఆయన ముచ్చటిస్తూ, ఆలయ అభివృద్ధి గ్రామ అభివృద్ధితో ముడిపడి ఉందని, భక్తుల సంఖ్య పెరిగితే ప్రాంతానికి ఆర్థికంగా మేలు జరుగుతుందని అన్నారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, టిడిపి పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం మరింత శోభాయమానంగా మారేందుకు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్తుల్లో ఆనందాన్ని కలిగించాయి.

# ఎల్ సి ఈ ఎస్ కళానిలియం ఆధ్వర్యంలో ఒంగోలు ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో నిర్వహించిన కూచిపూడి నాట్య సమ్మేళనం

**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,**ఎల్ సి ఈ ఎస్ కళానిలియం ఆధ్వర్యంలో ఒంగోలు ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో నిర్వహించిన కూచిపూడి నాట్య సమ్మేళనంలో ఒంగోలు శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయమునకు చెందిన కూచిపూడి నాట్యంతో అదరించారు గరుడ గమన కూచిపూడి సాంగ్ , బ్రహ్మాంజలి పాటతో కూచిపూడి నాట్యం తో అలరించారు. ముఖ్య అతిథి నేషనల్ డైరెక్టర్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ , వర్కర్స్ బోర్డ్ షేక్ సిద్దాంబీ విద్యావేత్త డాక్టర్ కొలకలూరు రవిబాబు ఆత్మీయ అతిథి డిపార్ట్మెంటులకు చెందిన ఆదినారాయణ, డాక్టర్ మద్దాలి మాధవరావు తదితరులు చిన్నారులను అభినందించారు. నాట్యా గురువు కే లక్ష్మి ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నాట్యం సోమవారంఅందర్నీ అదరించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి షేక్ సిద్దాంభి మాట్లాడుతూ చిన్నారుల్లో ఉండే ప్రతిభను వెలికి తీయటం సంతోషమని అన్నారు కూచిపూడి అనేది ఒక సాంప్రదాయమైన కళ అని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. నాట్య గురువు కే లక్ష్మి ఆధ్వర్యంలో చాలా తక్కువ సమయంలో చిన్నారులు వేదికపై ఎటువంటి తడబాటు లేకుండా కూచిపూడి నాట్యం ప్రదర్శన చేయటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. చిన్నారులను ప్రతి ఒక్కరు అభినందించాలని కోరారు. గౌరవ అతిథి డాక్టర్ కొలకలూరు రవిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూచిపూడి నాట్యాన్ని తల్లితండ్రులు కూడా ఇష్టమైన విధంగా చిన్నారులను ప్రోత్సహించాలని కోరారు. నాటి గురువు కే లక్ష్మి చిన్నారుల కు ప్రత్యేకంగా శ్రద్ధ చూపి వారిని కూచిపూడి నాట్యంతో తీర్చిదిద్దుతున్న విధానం ప్రశంసనీయమని అన్నారు ప్రతి ఒక్కరు చిన్నారులను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో వారు మంచి నాట్యం చేసే వారు తయారవుతారని అన్నారు. ఆత్మీయ అతిథి . శ్రీ వివేకానంద విద్యాసంస్థల అధినేత రఘు ప్రదీప్ మాట్లాడుతూ చిన్నారుల ప్రతిభ చాలా చూడముచ్చటగా ఉన్నదని అన్నారు తల్లితండ్రుల స్పందన ఉన్నప్పుడే చిన్నారులకు కూచిపూడి నాట్యం అనేది



రూపాంతరం చెందుతుందని అన్నారు మహిళలు ముందుకు వచ్చి తమ పిల్లలను ప్రోత్సహిస్తే కూచిపూడి నాట్యం అనేది ఒక గొప్ప నాట్యంగా విరాజిల్లుతుందని అన్నారు ఒంగోలులోని శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయంలో శిక్షణ నేర్చుకుంటున్న చిన్నారులు ప్రతిభను ప్రతి ఒక్కరు గుర్తించాలని కోరారు ఈ సందర్భంగా నాటి గురువు కే లక్ష్మి మాట్లాడుతూ కూచిపూడి నాట్యం నేర్చుకోవాలని అనుకునే వారు 7780698718 నెంబర్ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు కందుకూరు, గుంటూరు కరవధి నుండి చిన్నారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిపిఐ స్థూపాలకు ముప్పు లేదు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు** ,రహదారి విస్తరణ పనులలోభాగంగా సిపిఐ స్థూపాలకు ముప్పు లేదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం దివంగత కమ్యూనిస్టు ఉద్యమకారుడు కామ్రేడ్ ఒలేటి రాఘవులు భార్య కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు తో పాటు నాయకులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కలుసుకున్నారు .ఈ సందర్భంగా ఆయన తో కోటేశ్వరమ్మ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అధికారులు స్థాపం కొంత భాగం తొలగిస్తామని పేర్కొంటున్నట్లు వివరించారు స్పందించిన ఎమ్మెల్యే స్థూపానికి ఏం కాదని ముందు పక్క పారి గోడ కొంత భాగం రహదారి విస్తరణలో పోతుందని కాంటాక్ట్ కు చెప్పించి ఆ పారి గోడ నిర్మిస్తానని పేర్కొన్నారు ఉద్యమకారుల ఉద్యమాలను త్యాగాలను గౌరవిస్తానని అలాంటి ఉద్యమకారులు త్యాగాలకు జ్ఞాపకాలైన తోపాలకు ఇబ్బంది రాకుండా చేస్తానని మరోసారి స్పష్టంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆనందమోహన్ ఉప్పుటూరు మాధవరావు చంద్రమోహన్ దుర్గాప్రసాద్ మురళి నరసయ్యరామ్మూర్తి తదితరులు ఉన్నారు.

## టిడిపి క్యాలెండర్ ను ఆవిష్కరించిన.. యారవ, బొల్లా, మన్నం





**పామూరు, జనవరి 12, క్రైం కౌంటర్** పామూరు మండలం కంబాలదిన్నె గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు కంబాలదిన్నె పంచాయితీ తెలుగుదేశం పార్టీ క్యాలెండర్ ను ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, పామూరు మండల టిడిపి అధ్యక్షులు బొల్లానరసింహారావు ,మోపాడు రిజర్వాయర్ చైర్మనచుంచు కొండయ్య ,గ్రామ కమిటీ అధ్యక్షులు మన్నం రమణయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పామూరు టౌన్ ఉపాధ్యక్షులు కోటిరెడ్డి,పామూరు కస్టర్ కో కన్వీనర్ గోళ్ల వీరబాబు, మాజీ సర్పంచ్ గోళ్ల మాల్యాద్రికంబాలదిన్నె తెలుగు యువత అధ్యక్షులు ఏలూరి మాధవరావు, గోళ్ల వీరాంజనేయులు,మాజీ ఎంపీటీసీ గోళ్ల కొండయ్య, పొన్నగంటి రాజేంద్ర, ఓరుగంటి జయరాం , గోళ్ల శీను, సనమూరి ఆదిలక్ష్మమ్మ, సనమూరి వెంకటేశ్వర్లు, నల్లపోతుల శీను ,ఏలూరి మహేశ్వరరావు ,గోళ్ళ మాల కొండయ్య ,గోళ్ల మహేష్ ,పొన్నగంటి కొండలరావు ,కాకర్ల నర్సింహం, కొండ మాలకొండయ్య మరియు టిడిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో యువత భవిష్యత్తు ప్రమాదకరంగా మారింది

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 12,** జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. స్వామి వివేకానంద ఆలోచనలను ఆయన ప్రస్తావిస్తూ... యువత ఏకాగ్రత, లక్ష్యంతో కృషి చేస్తే దేశం బలపడుతుందని వివేకానంద నమ్మారని వివరించారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో యువత మాత్రం ఆ ఆశయానికి భిన్నంగా ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 8 త్రైమాసికాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్లు చెల్లించలేదని, రూ. 4,900 కోట్ల విద్యా దీవెన, రూ. 2,200 కోట్ల వసతి దీవెన బకాయిలు పేరుకుపోయాయని జగన్ విమర్శించారు. మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన... నెలకు రూ. 3,000 నిరుద్యోగ భృతి కూడా రెండు సంవత్సరాలుగా చెల్లించకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులు నిలిపివేయడం వల్ల యువత నైపుణ్యాలు పెంచుకునే అవకాశాలు కూడా దూరమవుతున్నాయని ఆయన



అన్నారు. ఈ పాలనలో యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని, చంద్రబాబు యువతకు వెన్నుపోటు పొడిచారని జగన్ విమర్శించారు.

# సినిమా



## ఆ మెగాస్టార్‌ను మళ్లీ చూశా.

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'మన శంకర వర ప్రసాద్‌గారు'. సంక్రాంతి కానుకగా ఇవాళ (జనవరి 12) ఈ మెగా మూవీథియేటర్లలో అడుగు పెట్టింది. ప్రీమియర్స్ షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకున్న ఈ మూవీ ఇప్పటికే రికార్డుల వేట మొదలు పెట్టింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ లోనూ ఈ మెగా మూవీకి భారీ వసూళ్లు వస్తున్నాయని తెలుస్తోంది. అనిల్ రావిపూడి తెరకెక్కించిన మన శంకరవరప్రసాద్ గారు సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయన తార హీరోయిన్ గా నటించింది. అలాగే విక్టరీ వెంకటేష్ మరో కీలక పాత్రలో మెరిశాడు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా ఈ మెగా మూవీని నిర్మించారు.

కాగా సామాన్యులతో పాటు సెలబ్రిటీలు కూడా మన శంకరవరప్రసాద్ సినిమాను వీక్షిస్తున్నాను. కుటుంబ సభ్యులతో కలిసి థియేటర్లకు వెళ్లి మెగా మూవీని ఆస్వాదిస్తున్నారు. అనంతరం ఆ విశేషాలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం మన శంకరవరప్రసాద్ గారు సినిమాను చూశారు. అనంతరం ట్విట్టర్ వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నాడు. 'ఆ స్వాగ్ .. స్టైలూ .. ఆ టైమింగు ..మళ్లీ చూసాం.. నిన్న రాత్రి ఇవన్నీ ఇంతలా ఉంటుంది అని తెలియక నార్మల్‌గా థియేటర్లోకి వెళ్లాం.. ఇప్పుడు పక్కా ప్లాన్డ్‌గా పేపర్స్ తో వెళ్దాం.. అనిల్ రావిపూడి అన్నా.. చిరంజీవి.. వెంకీ మామ సార్ ఆ ఇంటర్వెల్ షాట్.. రఫ్ఫాడించారు' అని రాసుకొచ్చాడు కిరణ్ అబ్బవరం. ప్రస్తుతంఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.





## చలికాలంలో క్యారెట్ తింటే ఏమవుతుంది..

చలికాలం వచ్చిందంటే మార్కెట్లో ఎటు చూసినా తాజా క్యారెట్లు దర్శనమిస్తాయి. కేవలం రుచికరమైనవే కాకుండా క్యారెట్లు ఈ సీజన్‌లో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, యాంటీఆక్సిడెంట్ల గని అని చెప్పవచ్చు. అయితే క్యారెట్లను పచ్చిగా తినడం కంటే వండి తింటేనే ఎక్కువ లాభమని పరిశోధనలు చెబుతున్నాయి. క్యారెట్లలో విటమిన్ ఏ పుష్కలంగా ఉంటుంది. అయితే ఇది కొవ్వులో కరిగే విటమిన్. మనం క్యారెట్లను కొంచెం నూనె లేదా నెయ్యితో కలిపి వండినప్పుడు, దానిలోని బీటా-కెరోటిన్ సులభంగా విడుదలవుతుంది. ఫలితంగా పచ్చి క్యారెట్ల కంటే వండిన క్యారెట్ల నుండి మన శరీరం 7 రెట్లు ఎక్కువ విటమిన్ ఏ ని గ్రహిస్తుందని పరిశోధనల్లో తేలింది.

చలికాలంలో క్యారెట్ తో కలిగే 5 అద్భుత ప్రయోజనాలు

రోగనిరోధక శక్తి పెంపు

చలికాలంలో జలుబు, దగ్గు, వైరల్ ఇన్ఫెక్షన్లు సర్వసాధారణం. క్యారెట్‌లోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి, బాక్టీరియాపై పోరాడేలా శరీరాన్ని బలోపేతం చేస్తాయి.

కంటి చూపు మెరుగు

క్యారెట్లలో ఉండే బీటా కెరోటిన్ కంటి చూపును మెరుగుపరుస్తుంది. చలికాలంలో కళ్లు పొడిబారడం వంటి సమస్యలను ఇది సమర్థవంతంగా నివారిస్తుంది.

మెరుగైన జీర్ణక్రియ


ఈ సీజన్‌లో జీర్ణక్రియ నెమ్మదించి మలబద్ధకం వచ్చే అవకాశం ఉంది. క్యారెట్‌లో ఉండే ఫైబర్ కడుపును శుభ్రపరచడంలో, జీర్ణక్రియను క్రమబద్ధీకరించడంలో సహాయపడుతుంది.

చర్మ సౌందర్యం

చలి గాలికి చర్మం పొడిబారి నిర్జీవంగా మారుతుంది. క్యారెట్‌లోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని లోపలి నుండి పోషించి, సహజమైన కాంతిని ఇస్తాయి.

బరువు నియంత్రణ

క్యారెట్లలో క్యాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువ. ఇది తిన్న తర్వాత కడుపు నిండుగా అనిపించి, త్వరగా ఆకలి వేయకుండా చేస్తుంది. తద్వారా శీతాకాలంలో పెరిగే బరువును నియంత్రించవచ్చు.



## తిప్ప తీగ కషాయం తాగితే..

ఆరోగ్యం మెరుగుపడడానికి ప్రధాన కారణం పాలు, కాఫీ, టీ, గుడ్లు, మాంసం వంటివి మానేయడమేనని ఖదర్ వాలి పేర్కొనాలి. దేహంలో దేవుడు ఆరోగ్యాన్ని ప్రసాదించాడని, కానీ మనం అనారోగ్యాన్ని కోరుకొని ఇవన్నీ తింటున్నామని ఆయన వాపోయారు. బియ్యం, చక్కెర, కాఫీ, సిగరెట్లు వంటి అలవాట్లకు మానవ కులం 20 ఏళ్లలోనే బానిసలైపోయిందని, పూర్వం ఈ ఆహార పదార్థాలు లేవని ఆయన అన్నారు. వంద సంవత్సరాల క్రితం కాఫీలు, టీలు, చక్కెరలు లేవని, బియ్యం కూడా ధనవంతులు మాత్రమే తినే వస్తువు అని, పేదవాళ్లు కొర్రలు, రాగులు వంటి చిరుధాన్యాలు తినేవారని చారిత్రక వాస్తవాలను తెలియజేశారు.

డాక్టర్ ఖాదర్ వలి అందించిన ఆరోగ్య సూత్రాల ప్రకారం, తిప్పతీగ కషాయం అనేక దీర్ఘకాలిక, సాంక్రమిక రోగాలకు ఒక సమర్థవంతమైన నివారణిగా ప్రశంసించబడింది. డయాబెటిస్, క్యాన్సర్, గుండె సమస్యలు వంటి ప్రధాన వ్యాధులతో పాటు.. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, జికా వంటి సాంక్రమిక రోగాలకు కూడా తిప్పతీగ కషాయం, గరిక కషాయం, బిల్వ కషాయం వంటివి వారం వారం తాగడం ద్వారా దూరంగా ఉండవచ్చని ఆయన స్పష్టం చేశారు. తిప్పతీగ మొక్క గుండె ఆకారపు ఆకులతో ఎక్కడబడితే అక్కడ పెరుగుతుందని, దీనిని "అమృతబల్లి" అని కూడా పిలుస్తారని, దాని ఔషధ గుణాలను చాలా మంది గుర్తించలేకపోతున్నారని ఖాదర్ వలి పేర్కొన్నారు. ఇది శరీరంలో ప్రతిరోధక కణాల ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా రోగనిరోధక శక్తిని బాగా పెంచుతుంది. సప్త పత్ర కషాయాల్లో ఒకటైన తిప్పతీగ, వైరస్లు, ఇతర వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

ఈ మొక్కకున్న ప్రత్యేకత ఏమిటంటే, అది ఎండిపోయినా కూడా వేర్లను భూమిలోకి పంపి, తిరిగి కొత్త ఆకులతో చిగురిస్తుంది. దీని కషాయం తయారుచేయడానికి, తిప్పతీగ ముక్క లేదా నాలుగు ఆకులను బాగా మరుగుతున్న నీటిలో ఐదు ఆరు నిమిషాలు ఉంచి, వడపోసుకుని తాగాలి. ఈ కషాయం వారానికి ఒకసారి తీసుకోవడం మంచిది. ప్రతి ఒక్కరి ఇంట్లో ఉండాల్సిన ఔషధ గుణాలున్న ఈ తీగ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో తోడ్పడుతుంది.

అలానే.. తీపిని పూర్తిగా తినడం మానేయమని చెప్పట్లేదని, తాటి బెల్లంతో పొబ్బట్లు, పాయసం, అరిసెలు వంటివి చేసుకోవచ్చని ఖాదర్ వలి అన్నారు. ఈ సాంప్రదాయ వంటకాలు రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెప్పారు. ఆయన సొంతంగా వీటిని రోజూ తింటానని, శక్తివంతంగా ఉంటానని ఉదాహరించారు. కషాయాలలో కొద్దిగా తాటి బెల్లం వేసుకోవడం వల్ల వాటి రుచి మెరుగుపడుతుందని, అన్ని రకాల కషాయాలను సులభంగా సేవించవచ్చని తెలిపారు.

## బంగ్లాదేశ్‌కు దిమ్మతిరిగే షాక్..

2026లో భారత్ ఆతిథ్యమివ్వనున్న టీ20 ప్రపంచకప్ కోసం తమ జట్టుకు భద్రతా ముప్పు ఉందని బంగ్లాదేశ్ చేసిన వాదనలను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తోసిపుచ్చింది. భారత్‌లో బంగ్లాదేశ్ జట్టు పర్యటనకు ఎలాంటి ముప్పు లేదని ఐసీసీ స్పష్టం చేసింది. ఈ పరిణామం ఇరు దేశాల క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ ఏడాది భారత్ వేదికగా జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026కు సంబంధించి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు వ్యక్తం చేసిన భద్రతా ఆందోళనలపై ఐసీసీ స్పందించింది. తాజా భద్రతా అంచనా నివేదికను ఐసీసీ బంగ్లాదేశ్‌తో పంచుకుంది. ఆ నివేదిక ప్రకారం, భారత్‌లో బంగ్లాదేశ్ క్రికెట్ జట్టుకు ఎలాంటి ప్రత్యేకమైన భద్రతా ముప్పు లేదని ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో నివేదించింది.

వివాదానికి నేపథ్యం: ఈ వివాదం బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ చేసిన వ్యాఖ్యలతో మొదలైంది. భారత్ పర్యటనకు సంబంధించి బంగ్లాదేశ్ జట్టు వ్యక్తం చేసిన భద్రతా ఆందోళనలను ఐసీసీ ధృవీకరించిందని ఆయన అంతకుముందు పేర్కొన్నారు. అంతకంటే ముందు, భద్రతా కారణాల దృష్ట్యా తమ జట్టు భారత్‌కు వెళ్లదని బంగ్లాదేశ్ జట్టు ప్రకటించడం సంచలనంగా మారింది.ఐసీసీ నిర్ణయం -- ప్రాముఖ్యత: అయితే, ఆసిఫ్ నజ్రుల్ చేసిన వాదనలను ఐసీసీ ఇప్పుడు అధికారికంగా తిరస్కరించింది. ఐసీసీ నిర్వహించిన స్వతంత్ర భద్రతా సమీక్షలో భారత్‌లో ఆటగాళ్లకు పూర్తి రక్షణ ఉంటుందని తేలింది. మెగా టోర్నమెంట్ల నిర్వహణలో భారత్ ఎల్లప్పుడూ కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తుందని, ఈ విషయంలో బంగ్లాదేశ్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఐసీసీ నివేదిక సారాంశం.



## క్రికెట్ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్.

మహిళల క్రికెట్ అభిమానులకు నిరాశ కలిగించే వార్త ఇది. నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియంలో జరగనున్న మహిళల ప్రీమియర్ లీగ్ (ఝూ) 2026 సీజన్ లోని మూడు మ్యాచ్‌లకు ప్రేక్షకులను అనుమతించకపోవచ్చు. బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ నవీ ముంబయి మున్సిపల్ ఎన్నికల కారణంగా భద్రతా కారణాల దృష్ట్యా బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

మహారాష్ట్రలో ఈ నెల 15న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల విధుల్లో భారీ సంఖ్యలో పోలీసులు, భద్రతా సిబ్బంది పాల్గొనాల్సి ఉంటుంది. అదే సమయంలో నవీ ముంబయిలో డబ్ల్యూపీఎల్ మ్యాచ్‌లు కూడా షెడ్యూల్ అయి ఉన్నాయి. ఎన్నికల పోలింగ్ రోజు, దానికి ముందు రోజు భద్రత కల్పించడం పోలీసులకు సవాలుగా మారింది. దీంతో జనవరి 14, 15, 16 తేదీల్లో జరగాల్సిన మ్యాచ్‌లను ఖాళీ స్టేడియాల్లో నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు.

ప్రభావితమయ్యే మ్యాచ్‌లు ఇవే: బీసీసీఐ వర్గాల సమాచారం ప్రకారం, కింది మూడు మ్యాచ్‌లకు ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉండకపోవచ్చు:

జనవరి 14: ఢిల్లీ క్యాపిటల్స్ ఐం యూపీ వారియర్స్

జనవరి 15: ముంబయి ఇండియన్స్ ఐం యూపీ వారియర్స్ (పోలింగ్ రోజు)

జనవరి 16: గుజరాత్ జెయింట్స్ ఐం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

టికెట్ల విక్రయాలు నిలిపివేత: ప్రస్తుతం అధికారిక టికెటింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో ఈ మూడు తేదీలకు సంబంధించిన టికెట్ల విక్రయాలను నిలిపివేశారు. జనవరి 17న జరిగే డబుల్ హెడర్ మ్యాచ్‌లకు మాత్రం టికెట్లు అందుబాటులో ఉన్నాయి. అంటే 17వ తేదీ నుంచి మళ్లీ ప్రేక్షకులను అనుమతించే అవకాశం ఉంది. బీసీసీఐ నిర్ణయం: షెడ్యూల్ ప్రకారం మ్యాచ్‌లు యథవిధిగా జరుగుతాయని, అయితే కేవలం ప్రేక్షకులను మాత్రమే నియంత్రించే అంశంపై చర్చిస్తున్నామని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. ఎన్నికల తేదీలు ప్రకటించక ముందే డబ్ల్యూపీఎల్ షెడ్యూల్ ఖరారు కావడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ప్రారంభ మ్యాచ్‌లకు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వచ్చిన తరుణంలో, ఇలా ఖాళీ స్టేడియాల్లో మ్యాచ్‌లు జరగడం ఫ్యాన్స్‌కు ఒకింత నిరాశ కలిగించే విషయమే. ఈ సీజన్ మొదటి దశ మ్యాచ్‌లు నవీ ముంబయిలో ముగిసిన తర్వాత, మిగిలిన మ్యాచ్‌లు, ఫైనల్ వడోదరలో జరగనున్నాయి. వడోదర షెడ్యూల్‌లో ప్రస్తుతానికి ఎటువంటి మార్పులు లేవు.




## అరుదైన ఘనత అందుకున్న విరాట్ కోహ్లీ

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో అరుదైన ఘనత అందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానానికి దూసుకెళ్లాడు. ఈ క్రమంలో శ్రీలంక దిగ్గజ ఆటగాడు కుమార సంగక్కరను అధిగమించాడు. ఈ జాబితాలో క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ మాత్రమే కోహ్లీ కన్నా ముందున్నాడు.ఆదివారం వడోదరలో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో కోహ్లీ ఈ మైలురాయిని అందుకున్నాడు. మ్యాచ్‌లో భాగంగా 20వ ఓవర్ ఐదో బంతికి తన 42వ పరుగు పూర్తి చేసినప్పుడు, సంగక్కర పేరిట ఉన్న 28,016 పరుగుల రికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు. సంగక్కర 594 మ్యాచ్‌లలో ఈ పరుగులు సాధించగా, కోహ్లీ మరింత వేగంగా ఈ ఘనతను చేరుకున్నాడు.ఇదే మ్యాచ్‌లో కోహ్లీ మరో రికార్డును కూడా సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగంగా 28,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా నిలిచాడు. కోహ్లీ కేవలం 624 ఇన్నింగ్స్‌లలోనే ఈ మార్కును చేరుకోగా, గతంలో ఈ రికార్డు సచిన్ (644 ఇన్నింగ్స్‌లు) పేరిట ఉండేది.ఈ మ్యాచ్‌కు ముందు 28,000 పరుగులకు 25 పరుగుల దూరంలో ఉన్న కోహ్లీ, 13వ ఓవర్లో బౌండరీతో ఆ మైలురాయిని దాటాడు. ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగుల రికార్డు 34,357 పరుగులతో సచిన్ టెండూల్కర్ పేరు మీదే అగ్రస్థానంలో ఉంది.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com